# చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
శనివారం
19.07.2025

సంపుటి : 15 సంచిక: 307
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వాన

గ్రేటర్ హైదరాబాద్‌లో పరిధిలో వాన దంచికొడుతుంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్, బేగంపేట, శేరిలింగంపల్లి, మణికొండ, కూకట్‌పల్లి, బాలానగర్, ఎల్బీనగర్, రాజేంద్రనగర్, మెహిదీపట్నం, బండ్లగూడ, హిమాయత్ సాగర్, లంగర్ హౌస్, గండిపేటలో భారీ వర్షం పడుతోంది. సికింద్రాబాద్, అల్వాల్, హకీంపేట, సీతాఫల్‌మండి, ఉప్పల్, రామ్‌నగర్, చిలకలగూడ, తార్నాక, హబ్సీగూడ తదితర ప్రాంతాల్లో వాన కురుస్తోంది.



## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

**చట్టం కోరుట్ల :** ములుగు జిల్లా కేంద్రం రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్ర మోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ దాడి బిక్షపతి, జనగాం జిల్లా అధ్యక్షుడు యు. నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ ధీర్, కార్యదర్శి సతీష్ చారి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి దొమ్మాటి రవి, ఉపాధ్యక్షులు బండారి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ములుగులో జరిగింది. టిఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గండ్రాతి విజయాకర్, టిఎస్ జెయు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రజిని, ఉపాధ్యక్షురాలుగా పోచంపల్లి రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూనియన్ సభ్యులు చల్లూరు మహేందర్ పెండం బిక్షపతి, ధనుంజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

**చట్టం, హనుమకొండ ప్రతినిధి :** నిధుల కొరత ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు, వివోఏలకు స్టీల్ బ్యాంక్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పర్యావరణానికి, మానవాళికి ప్లాస్టిక్ వినియోగం ప్రమాదకరంగా మారిందని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడలో స్టీల్ బ్యాంకు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించామని అన్నారు. మహిళా సంఘాలు స్టీల్ బ్యాంకు బాధ్యతలను నిర్వర్తిస్తారని, గ్రామాలలో స్టీల్ బ్యాంక్ నిర్వహణకు వారే బాధ్యులని పేర్కొన్నారు. గ్రామాలలో ఏ కార్యము జరిగిన వీటిని వినియోగించుకునేలా వివోఏలు కృషి చేయాలన్నారు. మానవ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తున్న కాలుష్యాల్లో ప్లాస్టిక్ ఒకటని, ప్లాస్టిక్ వాడకంతో ఆరోగ్యానికి హానికరంగా, విషంగా మారుతుందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా అందరూ కూడా స్టీల్ వస్తువులనే వినియోగించాలని సూచించారు. ఫంక్షన్స్ లో ప్లాస్టిక్ ప్లేట్ల స్థానంలో స్టీల్ లేదంటే మోదుగు ఆకు విస్తర్లను వాడాలన్నారు. ప్లాస్టిక్ ను వాడొద్దు అని కోరారు. నియోజకవర్గంలో 340 హోటల్స్ ఉండగా వాటికి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో ఉన్న 49 హోటళ్లకు 100 స్టీల్ ప్లేట్లు, గ్లాసుల చొప్పున పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని తన తండ్రి పేరిట స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసి వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గత పదేళ్లలో పేదలకు ఇల్లు రాలేదని అన్నారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అర్హుల జాబితాను రూపొందించి ఇస్తే తాను వారికి ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా 400 నుంచి 600 స్క్వేర్ ఫీట్ల వరకే ఇల్లు నిర్మాణం చేసుకోవాల న్నారు. ఎక్కువ విస్తీర్ణం లో ఇల్లు కట్టుకొని ఇబ్బందులు పడొద్దని కోరారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులను



రాష్ట్ర ప్రభుత్వం జమచేసినట్లు తెలిపారు. నివాస గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. మహిళా సంఘాల పేర్లతో బస్సులు ఇవ్వనున్నామని, వాటికీ ఓనర్లుగా మహిళా సంఘాలనే చేయబోతున్నామని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. నిధులు లేకున్నా ప్రజా సంక్షేమ పట్ల చిత్తశుద్ధితో పథకాలను అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. భీమదేవరపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తన తండ్రి గారి పేరిట స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల అనేక రోగాల బారిన పడతారని, వివోఏలకు స్టీల్ బ్యాంకు ద్వారా స్టిల్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు, మహిళలకు స్టీల్ బ్యాంక్ కిట్లను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. అంతకుముందు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్తకొండ లోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నారాయణగిరి నుండి కొత్తకొండ వరకు రోడ్డు విస్తరణ పనులను ఎర్రబెల్లి గ్రామం వద్ద నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ములుకనూరులోని రైతు వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు.

## ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడ్తారా..?



### మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి

**చట్టం :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఎన్నారై సెల్‌పై ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నిలదీశారన్నారు. ఇచ్చిన హామీని ప్రశ్నించినందుకే వేల్పూర్ ఘటన చోటుచేసుకుందన్నారు. ఒక ఎమ్మెల్యే ఇంటికి కాంగ్రెస్ నాయకుడు అక్రమంగా ప్రవేశించడమే కాకుండా వీడియోలు తీయడం సమంజసం కాదన్నారు. ఆయనను వదిలేసి తమ కార్యకర్తలపై కేసులు వేయడం సిగ్గుచేటన్నారు.తమ పార్టీ ఎమ్మెల్యే ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించిన వ్యక్తిని సెల్ఫ్ ప్రొటెక్షన్‌లో భాగంగానే తరిమికొట్టామని బాజిరెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఫ్రెండ్లీ పోలీసులు లేరని.. ఎనిమీ పోలీసులుగా తయారయ్యారని ఆరోపించారు.కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లతో పోలీసులు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారన్నారు. తమపై ఎన్ని కేసులు పెట్టినా.. ఎంతమంది అరెస్ట్ చేసినా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. రెండు జాతీయ పార్టీలు అభివృద్ధిపై కాకుండా నాయకుల అభివృద్ధి కోసం పాటుపడుతున్నాయని విమర్శించారు. సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ విఠల్, బాజిరెడ్డి జగన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన వెనుకబడిన

## కొల్లాపూర్‌కు అండగా ఉంటాం: సీఎం

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెంట్లవెల్లి మండలానికి చెందిన జటప్రోలు గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసి, అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు.అత్యంత వెనుకబడి ఉన్న కొల్లాపూర్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం స్పష్టం చేశారు.కొల్లాపూర్ ప్రజలకు అండగా ఉంటాం.అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నాం.త్వరలో మంత్రి దామోదర రాజ నర్సింహాతో కలిసి ఈ నియోజకవర్గంపై సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ఎంపీ మల్లు రవి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ సంకల్పం

**చట్టం మెదక్ ప్రతినిది :** మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పావలా వడ్డీ, వడ్డీ లేని రుణాలు ఇచ్చే కార్యక్రమం చేపట్టింది. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు మరియు గనులు & భూగర్భ శాస్త్ర మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి మహిళా సంఘ సభ్యులకు చెక్కులు, రేషన్ కార్డ్స్ పంపిణీ చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి మెదక్ కలెక్టరేట్ లో నిర్వహించిన ఇందిర మహిళ శక్తి సంబరాలలో కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.. ముందుగా ఇందిరా మహిళా శక్తి సంబరాలను మంత్రివర్యులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఉచిత మహిళ బస్సు, గ్యాస్, సబ్సిడీ తదితర సంక్షేమ కార్యక్రమాలు ఉన్నాయన్నారు. మహిళలకు మహిళ క్యాంటీన్లో ఎలక్ట్రిక్ బస్సులు పెట్రోల్ పంపులు ఇస్తున్నామన్నారు. మహిళలు పట్టుదలతో పని చేస్తారు అనుకున్నది సాధిస్తారు బ్యాంకులు అందుకే ముందుకు రావడం జరిగిందని వివరించారు.వడ్డీ లేని రుణాలు మహిళలకే వెళ్లినప్పుడు కుటుంబం బాగుపడుతుంది తదనంతరం రాష్ట్రం బాగుపడుతుంది దేశం బాగుపడుతుందని చెప్పారు. 6 గ్యారంటీలు సరిగా అమలు చేస్తున్నారా



లేదా అనేది రివ్యూ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు.ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు మేలు చేయాలనే గరీబి హటావో స్కీం తీసుకొచ్చిందన్నారు. కేంద్రం నుంచి మాట్లాడి తెలంగాణకు నిధులు తీసుకురావాలని మెదక్ ఎంపీ ని కోరారు.మన రాష్ట్రం నుంచి టాక్స్ కేంద్రాన్ని కడుతున్నాం..ముఖ్యమంత్రి మాట ప్రకారం ఇందిర మా ఇల్లు ఇవ్వడం జరిగిందన్నారు.10 సంవత్సరాలు గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వలేదు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెదక్ జిల్లా వ్యాప్తంగా 9 వేల ఇవ్వడం జరిగింది..60 వేల కోట్ల అప్పులు ఉన్న రాష్ట్రాన్ని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్లకు తీసుకెళ్లిందనీ ఖజానా మొత్తం ఖాళీ చేసిందని వివరించారు.కార్మిక, ఉపాధి, గనుల శాఖమంత్రి వివేక్ వెంకటస్వామి ఖజానా ఖాళీ.అయినా .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఖజానా చూస్తే అప్పులే ఉన్నాయన్నారు..ఖజానా ఖాళీ ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తారని ప్రతిపక్షాలు ప్రశ్నించిన ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళలు కోటీశ్వరులు కావాలని బ్యాంకు లింకేజ్ కల్పించడం జరిగిందన్నారు మహిళా సంక్షేమానికి గత సంవత్సర కాలంలో .జిల్లా వ్యాప్తంగా 100 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగింది.. వడ్డీ లేని రుణాలు మెదక్ నియోజకవర్గంలో 4కోట్లు పై బడి రిలీజ్ చేయడం జరుగుతుందని,ప్రమాద బీమా నలుగురికి ఇవ్వబోతున్నాం అని చెప్పారు.మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు 4390 మందికి ఇవ్వబోతున్నాం.. అని వివరించారు. రేషన్ కార్డు లో మార్పులు చేర్పులు చేస్తున్నాం... జిల్లా వ్యాప్తంగా 9964. మందికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోయితున్నాం.. అని అన్నారు. అలాగే రెండు లక్షల 16 వేల మంది రేషన్ బియ్యం ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ మహిళా పురోభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని.బ్యాంక్ లింకేజ్ ద్వారా 35 కోట్లు మెదక్ నియోజకవర్గంలో వడ్డీ లేని రుణాలు నాలుగు కోట్ల ఇవ్వడం జరుగుతుంది అన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ. సునీత విలియమ్స్ మల్లోతు పూర్ణను ఆదర్శంగా తీసుకోవాలని స్వయం సహాయక సంఘాల మహిళలు ఇంటికి పరిమితం కావద్దన్నారు స్వయం సంఘాల మహిళలు రాజకీయాలకు రావాలని హితవు.. పలికారుఅన్నిరంగాలలో మహిళలు మగవారికి దీటుగా ముందుకు వెళుతున్నారు...33 శాతం రిజర్వేషన్ మహిళలు ఉపయోగించుకోవాలని తెలిపారు కేంద్రము రాష్ట్రమిచ్చిన రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి..బెల్ట్ షాపు నుండి గ్రామాలను రక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది..లబ్ధిదారులకు తగ్గట్టుగా కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలని ఎంపీ కోరారు. గ్రంధాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని , అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుంది అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, అడిషనల్ పిడి సరస్వతి, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, హవేలీఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక, స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు దీటుగా...

- ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలి
- ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా వేగవంతంగా అధికారులు సహాయ చర్యలు చేపట్టాలి

**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి :** షాద్‌నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా రెండు రోజుల నుండి వర్షాలు మోస్తరు నుంచి భారీ స్థాయికి పెరిగాయి. ఎడతెరిపిలేని వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రహదారులపై నీటి ప్రవాహం పెరిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు అంధకారంలో చిక్కుకుపోయారు. ఇక పలు గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో నీరు నిలిచి సీజనల్ వ్యాధుల శృతి పెరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.వర్షాకాలం అంటేనే అంటువ్యాధుల ముప్పు మొదలయ్యే కాలం.వర్షాల తీవ్రతతో వీటి వ్యాప్తి వేగంగా జరుగుతుందనే ఆందోళన వైద్య నిపుణుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో జ్వరాల లక్షణాలతో వచ్చే రోగుల సంఖ్య పెరుగుతోందని సమాచారం. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



**ప్రభుత్వానికి సవాల్... సమన్వయంతో పని చేయాలి**

విపత్కర పరిస్థితులను ఎదుర్కొనడానికి ప్రభుత్వం సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి పంచాయతీలో కార్యదర్శులతో పాటు పారిశుధ్య సిబ్బంది విధులు చక్కగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి.ప్రధానంగా తీసుకోవాల్సిన చర్యలు... పరిసరాల శుభ్రత ప్రతి రోజూ నిర్వహించాలి. తాగునీటి బావుల్లో క్లోరినేషన్, కాలువల శుభ్రత నిరంతరం కొనసాగించాలి.డెంగీ, మలేరియా నివారణకు ఇంట్లో ఖాళీ డబ్బాలు, డ్రమ్ములు, కూలర్లలో నీరు నిలవకుండా చూడాలి. ఫాగింగ్ నిర్వహణ, చెత్తను డంప్ యార్డుకు తరలింపు వంటి చర్యలు పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టాలి.వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల లక్షణాలపై అవగాహన కల్పించాలి.పురాతన భవనాలు ఖాళీ చేయాలి. శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివాసం ఉంటే ప్రాణ హాని జరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి ఇళ్లలో నివసిస్తున్న వారు తక్షణమే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచిస్తున్నారు. ఎవరైనా ప్రమాదంలో ఉన్నట్లయితే స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలి.

**రైతులకు ముందస్తు సూచనలు**

పంటలను రక్షించుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు కొన్ని సూచనలు ఇచ్చారు.పొలాల్లో నీరు నిలిచకుండా నికాసీ మార్గాలు ఏర్పాటు చేసుకోవాలి.నీటి నిల్వల వల్ల నష్టం కలగకుండా ముందుగానే తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.ఏఈవోలు, రైతు బంధు సమితి సభ్యులు రైతులకు సూచనలు ఇవ్వాలి.ఎరువులు, తడి నుండి రక్షించాలి.వాతావరణ శాఖ ప్రకారం మరో మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఈ నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ముందుగానే ఇతర ప్రాంతాలకు తరలిపోవాలని అధికారులు కోరుతున్నారు.ప్రవహిస్తున్న చెరువులు కుంటల వద్దకు వెళ్లకూడదని అధికారులు హెచ్చరిస్తున్నారు. అదే విధంగా ప్రభుత్వ యంత్రాంగం హెల్ప్‌లైన్ నెంబర్లు, రెస్క్యూ బృందాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసింది. జిల్లా, గ్రామ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని ప్రజల కోరుతున్నారు.

## పసికందు మృతదేహం లభ్యం

**చట్టం రామగుండం కమిషనరేట్:** గోదావరిఖని లో ఉదయం 10:30 గంటలకు రాజ్యలక్ష్మి కాలనీ కమాన్ బోర్డు వద్ద గల డ్రైనేజీ మోరిలో ఎవరో ఒక పసికందు యొక్క మృతదేహం గుర్తించి సమాచారం అందివ్వగా, మున్సిపల్ అధికారి యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ,దర్యాప్తు చేయడం జరుగుతుంది వన్ టౌన్ ఎస్ఐ కే. రమేష్ తెలిపారు.

## ఎన్టీపీసీ సంస్థ విలువైన సామాగ్రి పట్టివేత

**చట్టం రామగుండం కమిషనరేట్:** ఎన్టీపీసీ రామగుండం-తెలంగాణ ప్రాజెక్టులో చోరీకి గురైనా విలువైన సామాగ్రిని ఎన్టీపీసీ పోలీసులు చాక చక్యంగా పట్టుకున్నట్లు ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ తెలిపారు. ఎన్టీపీసీ సంస్థకు చెందిన వస్తువులు చోరీకి గురయ్యాయని ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు హెచ్ఆర్ ఏజీఎం బిజయ్‌కుమార్ సిగ్దర్‌తో పాటు పలువురు అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్సై తన సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మేడిపల్లి సెంటర్ సమీపంలోని ఓ దుకాణంలో సామాగ్రి ఉన్నట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఎన్టీపీసీ సామాగ్రి విలువ రెండు లక్షల ఎనభై వేలు ఉంటుందని అన్నారు. సామాగ్రిని (క్రషర్ హ్యామర్స్) చోరీ చేసిన హర్యానాకు చెందిన వకీల్, ఎన్టీపీసీ రామగుండం ప్రాంతానికి చెందిన అనిల్‌ను అదుపులోకి తీసుకోవడంతో పాటు ట్రాక్టర్, జేసీబీని సైతం స్టేషన్‌కు తరలించారు. కేసు విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## గంజాయి పట్టివేత

- అదుపులో ఒకరు, మరో ఇద్దరు పరార్
- 100 గ్రాముల పట్టివేత
- ఎన్టీపీసీ ఎస్సై టి.ఉదయ్‌కిరణ్



**చట్టం రామగుండం కమిషనరేట్:** ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో 100 గ్రాముల గంజాయి పట్టుబడినట్లు ఎస్సై టి.ఉదయ్‌కిరణ్ తెలిపారు. గురువారం రాత్రి ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ ప్రాంతంలో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో స్కూటీపై వెళుతున్న ఒకరిని నిలిపి వాహన సంబంధిత పత్రాలను తనిఖీ చేస్తుండగా గంజాయి కనిపించింది. దీంతో అతడితో ఉన్న వారిని పట్టుకునే లోపే ఇద్దరు పరారయ్యారని, ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి 100 గ్రాములు ఉంటుందని, నిందితుడు రామగుండం కార్పొరేషన్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన బొల్లి అజయ్, పరారైన ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. ఒక స్కూటీతో పాటు మరో వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. నిషేధిత గంజాయిని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు.

## గోదావరిఖని లోని బచ్పన్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు



**చట్టం రామగుండం :** రామగుండం గోదావరిఖని లోని బచ్పన్ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలను నిర్వహించారు... పిల్లలందరూ బోనాలు ఎత్తుకొని అంగరంగ వైభవంగా అమ్మవారికి బోనాలు సమర్పించారు.. అనంతరం పిల్లలు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు మన సంస్కృతి సాంప్రదాయం మీద ప్రతి ఒక విద్యార్థికి అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని అలాగే ప్రతి ఒక్క పండుగకు వారి సాంప్రదాయాలు కట్టుబాట్లు ఉట్టిపడేలా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం బోనాల పండుగను బాగా ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** జిల్లాలోకి ప్రవేశించిన పెద్దపులి సంచారం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పులి సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేయాలని రాష్ట్ర ప్రిన్సిపాల్ చీఫ్ కన్జర్వేటర్ ఫారెస్ట్ అధికారి ఏలుసింగ్ మేరు జిల్లా అటవీశాఖఅధికారులను ఆదేశించారు.గత ఐదు రోజుల క్రితం రామారెడ్డి మండలం రెడ్డిపేట స్కూల్ తండాలో పెద్దపులి సంచరించిన ప్రాంతాన్ని శుక్రవారం ఏలుసింగ్ మేరు పరిశీలించారు. ఆవుపై దాడి చేసిన ప్రాంతాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెద్దపులి అడుగు జాడలను అధికారులు ఆయనకు చూపించారు. పెద్దపులి ఆచూకీ కోసం ఏర్పాటు చేసిన ట్రాక్ కెమెరాలను ఆయన పరిశీలించారు. పెద్దపులి కదలికలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుండాలని అధికారులకు సూచించారు. పులి ఎక్కడికి వెళ్తుంది.. ఎలా ఉందనే విషయాలను కనిపెడుతూ ఉండాలన్నారు. పులికి సంబంధించిన సమాచారాన్ని ప్రతిరోజు తమకు పంపించాలని ఆదేశించారు. అంతకుముందు ఆయన కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఆయన వెంట జిల్లా అటవీశాఖ అధికారిని నిఖిత, ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ రామకృష్ణ, కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారులు ఉన్నారు.

## వేల్పూరు దాడిని ఖండించిన బిగాల: ప్రశాంత్ రెడ్డి ఇంటిపై దాడి సరికాదు




**చట్టం నిజామాబాద్:** బాల్కొండ నియోజకవర్గం వేల్పూరులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడానికి పత్రికలు, టీవీ ఛానెళ్లు, న్యాయస్థానాలు ఉన్నాయని, దాడులు సమంజసం కాదని ఆయన అన్నారు. ప్రశాంత్ రెడ్డిని కలిసిన గణేష్ బిగాల మాట్లాడుతూ ఇలాంటి దాడుల సంస్కృతికి తెరలేపొద్దని సూచించారు. నిజామాబాద్‌లో రాజకీయంగా ప్రశాంతమైన వాతావరణం ఉందని, దాన్ని దాడులతో, విభేదాలతో పాడుచేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రశాంత్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని పోలీసులు వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గణేష్ బిగాల డిమాండ్ చేశారు.

## ఉమ్రి కే గ్రామంలో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నాభావు సాతే 56వ వర్ధంతి

**చట్టం, తానూర్ :** నిర్మల్ జిల్లా తానూర్ మండలం లోని ఓ గ్రామంలో ఉమ్రి కే గ్రామం లో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్న భావు సాతే యొక్క 56వ వర్ధంతి సందర్భంగా అన్న భావు సాతే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కమిటీ అధ్యక్షులు చిలింకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభి నూతి కోసం పోరాడిన వ్యక్తి కార్మికుల కోసం పాటుపడిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది కేవలం అది డాక్టర్ అన్న భావు సాతే అని కొనియాడారు. ఆగస్టు ఒకటో తేదీన అన్న భావు సాతే జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు చిలింకర్ లక్ష్మణ్, చిలింకర్ సాయి, చిలింకర్ చంద్రకాంత్, చిలింకర్ శ్రావణ్, ఉమ్రి కే గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొచ్చెరి మైసమ్మ వద్ద భారీగా భక్తుల సందడి



**చట్టం నస్రుల్లాబాద్ :** ఆషాడ మాసంలో బోనాల ఉత్సవాల సందర్భంగా కామారెడ్డి జిల్లా నసరుల్లాబాద్ మండలం మైలారం గ్రామ శివారులో గల ఓ చెట్టు కింద వెలసిన కొచ్చేరి మైసమ్మ అమ్మవారు మైలారం గ్రామస్తులు ప్రతి ఇంటి నుండి ఉదయం బంధువులతో కలిసి దేవాలయానికి చేరుకొని మేకలు కోళ్లు అమ్మవారికి బలివిచ్చి నైవేద్యం సమర్పించి అక్కడె వంటలు చేసుకొని బంధుమిత్రులతో కలిసి వనభోజనాలు చేసి అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ కొచ్చేరి మైసమ్మ అమ్మవారు వందల సంవత్సరాల క్రితం మైలారం గ్రామ శివారులోని ఓ భారీ చెట్టు కింద వెలిసిన మైసమ్మ తల్లికి, మైలారం గ్రామంలోని ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యులో కోచ్చేరి మైసమ్మ తల్లి పేరున ప్రతి ఒక ఇంట్లో అమ్మవారి పేరుతో నామకరణం చేస్తారని, అలాగే ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో మొదటి రోజు ప్రతి ఇంటి నుండి బోనాలతో ఊరేగింపుగా గ్రామం నుండి గ్రామ గ్రామ శివారు గల కొచ్చేరి ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. రెండో రోజున శుక్రవారం రోజు మైలారం, లింగంపల్లి తండా, మైలారం తండ, నుండి గ్రామస్థులు బారి సంఖ్యలో ఆలయానికి చేరుకొని, అమ్మవారికి, నైవేద్యం పెరుగు అన్నం తీపి నైవేద్యం సమర్పించి, కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాల్లో వంటలు చేసుకొని అక్కడే వనభోజనాలు చేస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్నీ వసతులు కల్పిస్తామన్నారు. ఏ పండగ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, మైలారం గ్రామ పెద్దలు, యువకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అంగరంగ వైభవంగా ఘనంగా మైసమ్మ పండగ నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు.

## భైంసా పట్టణ కేంద్రంలో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్న భావు సాతే 56వ వర్ధంతి



**చట్టం, భైంసా :** ముధోల్ నియోజకవర్గం లోని భైంసా పట్టణ కేంద్రంలో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్న భావు సాతే స్టాచ్ వద్ద మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయి రాజన్న మాజీ జడ్పీటీసీ క్రాంతి సేన రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం భలేరావు తానూర్ భీమ్ పవార్ కలసి అన్న భావు సాతే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాబోయే ఆగస్టు ఒకటో తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల జాతి కోసం పోరాడిన వ్యక్తి జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. వారితోపాటు గోడాపూర్ చంద్రభాన్, గణపతి, పూజారి లక్ష్మణ్ 108, మొగలి దత్తు, దుర్పత్ బాయి, గాడేకర్ రాజు భైంసా, వాగ్మరే బాలాజీ మౌల గైక్వాడ్ సాయినాథ్ ఝురి బి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల మహాగర్జన సభకు మద్దతుగా సమావేశం



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో జూలై 27న వికలాంగుల సంఘాల ఆధ్వర్యంలో చలో రాజన్న సిరిసిల్ల కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ముఖ్యంగా వికలాంగులకు పింఛన్ రూ.6000, ఇతర చేయూత పింఛన్ రూ.4000, తీవ్ర అంగవైకల్యం గల వారికి రూ.15000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేగాక RTCలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇవి ప్రధానంగా 25 డిమాండ్లలో భాగంగా ఉన్నాయని, ఆగస్టు 13న హైదరాబాద్‌లో నిర్వహించనున్న వికలాంగుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో MRPS సీనియర్ నాయకత్వం, MSP జిల్లా స్థాయి ప్రతినిధులు, VHPS మండల స్థాయి ఇన్చార్జ్‌లు, వికలాంగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గుడిసె సమాజానికి చెందిన నాయకులు, స్థానిక సంస్థల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

## వేములవాడ సెల్ పాయింట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆషాఢ మాస వనభోజనాలు



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ పట్టణ సెల్ పాయింట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని వనభోజన కార్యక్రమం వైభవంగా జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు చౌటపల్లి వెంకటేష్ నేతృత్వంలో యజమానులు నిర్మల్ జిల్లా అడెల్లి పోచమ్మ ఆలయం వద్దకు బస్సులో బయలుదేరారు. ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అధ్యక్షుడు కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించారు. సభ్యులందరూ ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛమైన వాతావరణంలో ఆటపాటలతో ఆనందంగా వనభోజనాలు సాగించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ, "సెల్ పాయింట్ యజమానుల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం అని, రోజు తీవ్ర ఒత్తిడితో ఉన్న మనస్సుకు మానసిక ఉల్లాసం ప్రశాంతత కోసం ప్రతియేటా నిర్వాహకుల సహకారంతో వనభోజనాలు నిర్వహిస్తాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెల్ పాయింట్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వశిష్ట స్కూల్లో ఘనంగా బోనాల పండుగ

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక వశిష్ట హై స్కూల్ ఆదర్శ నగర్ యందు బోనాల పండుగ ఉత్సవాలను నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థినిలు అమ్మవారి వేషధారణలో ,విద్యార్థులు పోతురాజు విన్యాసాలు చేపట్టి ఆకట్టుకున్నారు . తెలంగాణ సాంప్రదాయంలో విద్యార్థులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బోనాల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు. క్లుప్తంగా వివరించారు ఈ యేడాది వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండి కర్షకులకు సకాలంలో వర్షాలు కురిసి పంటలు దిగుబడి వచ్చి వాటికి గిట్టుబాటు ధరలు కలిగించే విధంగా మానవ మనుగడలో ప్రతి పక్షి పశువు మూగజీవులకు నీరు అందేలా వాగులు వంకలు గుంటలు పొరలు పొంగి నీరు ఉండాలని కోరుతూ అందరూ సుఖశాంతులతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్, ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవి మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.



## అమృత్ స్కీం పై జిల్లా కలెక్టర్ సీరియస్...



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం తనిఖీ చేశారు. అమృత్ పథకంలో భాగంగా నిర్మాణం చేపడుతున్న పైప్లైన్ పనులు, కళాభారతి ఆడిటోరియం పనులను సంబంధిత పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మున్సిపల్ కమిషనర్, మెగా సంస్థ వారితో కలిసి పర్యవేక్షించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**ప్రభుత్వ మెడికల్ కళాశాల**

అలాగే నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలకు నీటిలైన్ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కొత్త బస్టాండ్ వద్ద డ్రెయినేజీ పూడికతీతను పరిశీలించారు. అక్కడి నుంచి తీసిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించి సిబ్బంది, విద్యార్థుల హాజరు పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించిన అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజు మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ .ఎఫ్. బి .ఎస్ పథకం ను సద్వినియోగం చేసుకోవాలి



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** జాతీయ కుటుంబ లబ్ధి పథకంను రూపాయలు సద్వినియోగం చేసుకోవాలని పాల్వంచ మండల తహసిల్దార్ హిమబిందు తెలిపారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల తహసిల్దార్ హిమబిందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా తీసుక వచ్చిన స్కీమ్ జాతీయ కుటుంబ ఆర్థిక లబ్ధికోసం ఎవరైతే భర్త చనిపోయి 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు లోపు ఉన్న మహిళలకు ఈ పథకం వర్తిస్తుందని, వారికి ప్రభుత్వం నుండి ఒక్కొక్క మహిళకు 20 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అని అన్నారు.పాల్వంచ మండలంలోని అన్ని గ్రామాల మహిళలు వెంటనే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . వెంటనే మీ దగ్గరలో ఉన్న మీ సేవకు వెళ్లి ఆధార్ కార్డు, రేషన్ కార్డు , క్యాస్టు, ఇన్కమ్,లోకల్ సర్టిఫికెట్ తీసుకువెళ్లి మీ సేవలో అప్లై చేసి పాల్వంచ మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు. ముఖ్యంగా భర్త చనిపోయిన మహిళలకు వారి కొడుకు కూతుర్లకు 18 సంవత్సరంలోపు ఉంటేనే ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. భర్త చనిపోయిన మహిళలు ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి 20 రూపాయల ఆర్థిక సహాయం పొందాలని కోరారు.

## విద్యార్థి హక్కుల కోసం 23న బంద్.. వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థలలో నెలకొన్న సమస్యలు, కార్పొరేట్ ప్రైవేట్ సంస్థల దోపిడీపై నిరసనగా ఈ నెల 23న విద్యాసంస్థల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. చందానగర్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ బంద్‌కు సంబంధించిన వాల్‌పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం. పవన్ చౌహాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రణయ్, శంకర్, ఎఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ... కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజుల ద్వారా విద్యార్థులను తీవ్రంగా నలిపేస్తున్నాయని, విద్యను వ్యాపారంగా మార్చేశారంటూ మండిపడ్డారు.అలాగే, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని, పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్‌షిప్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇప్పటికీ బకాయిలుగా ఉన్నాయని ఆరోపించారు.వెంటనే వాటిని విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల పక్షంగా ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మండల నాయకులు నితీష్, ధర్మతేజ్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పై దౌర్జన్యాలు



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం రోజు అభ్యుదయ మాల సంక్షేమ సంఘం సభ్యులు ఆర్డిఓ రాజా గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 2010వ సంవత్సరంలో సంఘ భవన నిర్మాణం కోరకై స్థలాన్ని మామిడిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ స్థలంలో బేస్మెంట్, పిల్లర్లు వేసి స్లాబ్ లెవెల్ పిల్లర్లు వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎస్డిఎఫ్ నిధుల ద్వారా స్లాబ్ వేయడానికి సిద్ధమవుతుండగా ఆర్మూర్ మున్సిపాలిటీ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధతో కూల్చడానికి జెసిబి తో వచ్చారని అన్నారు. ఇలా దళితుల పై దౌర్జన్యాలు ఎన్ని రోజులు కొనసాగుతాయని వారు ప్రశ్నించారు. అగ్రవర్ణాలతో కుమ్మక్కై దళితులకు ద్రోహం చేస్తామంటే ఊరుకోమన్నారు. దళితులతో రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోమని అందుకు తగిన విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మేము భవనం నిర్మించుకోవడానికి బేషరతుగా సహకరించాలని కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుదర్శన్, ఉపాధ్యక్షులు రవీందర్, కార్యదర్శులు అనంతరావు, సిరిల్ రావు, రవి, ప్రధాన కార్యదర్శి నరసయ్య, ఈసీ సభ్యులు పింజ పెద్ద భోజన్న, సభ్యులు నరసింగరావు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు అంగరి ప్రదీప్, మూగ ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మైలారం బాలు, సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్, ఐఎఫ్టియు దాసు, సిఐటియు మండల కన్వీనర్ కుతాడి ఎల్లయ్య, దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు, ప్రతినిధులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కందర్ పల్లి గ్రామంలో మహాలక్ష్మి మందిర ప్రారంభోత్సవం



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని బిచ్కుంద మున్సిపాల్ పరిధి కందర్పల్లి గ్రామం లో మహాలక్ష్మి మందిరం ప్రారంభోత్చవ కార్యక్రమానికి హాజరైన జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే . మత మహాలక్ష్మి గ్రామ ప్రజలకు, రైతులకు పడిపంటలకు పశువులకు చల్లని దీవెనలు ఎల్లపుడు ఉండాని కోరారు.ఈ కార్యక్రమం లో సోసైటీ వైస్ చైర్మన్ యాదరావు, గంగారం సార్, మారుతీ, కంగ్టి రాములు, బస్వారాజ్ పటేల్, ధరణి అశోక్ పటేల్, కల్లాలి మాజీ సర్పంచ్ సంజు పటేల్, డాక్టర్ రాజు బి ఆర్ఎస్ పార్టీ నాయకులు & కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో ప్రైవేట్ వ్యక్తి




**చట్టం పెద్దపల్లి:** ఏదైనా ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి ప్రజలు తమ సమస్యలను అవసరాలను సర్టిఫికెట్లను జారీ చేయించుకోవడానికి వెళ్తారు కానీ అందుకు విరుద్ధంగా పెద్దపల్లి మండల కేంద్రంలో గల ఎమ్మార్వో ఆఫీస్ లో తెల్ల పాయింట్ తెల్ల షర్టు ఒక నల్లటి బ్యాగు భుజాన వేసుకొని బాబు అనే వ్యక్తి అనధికారికంగా ఆఫీసులో నివాసం , కులం , ఓ బి సి , ఆదాయం సర్టిఫికెట్ల చేయించడం ఒక్కడే చేస్తున్నాడు.పెద్దపల్లి మండల కేంద్రంలోని చుట్టు ప్రక్కల గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు మీరు వెళితే ఆఫీసులో రోజుల తరబడి తిరగాల్సి వస్తుంది నేనైతే నాకు అందరు అధికారులు తెలుసు నేను ఆఫీసులో మీకు చేయిస్తాను నాకు డబ్బులు ఇవ్వండి అని అంటూ ఉంటాడు. భూములకు సంబంధించిన పహానిలు పత్రాలు ఇప్పించడంలో నేను చేయిస్తాను అంటూ ప్రజలను నమ్మబలికి డబ్బులు వసూలు చేస్తున్నాడని గతంలో కూడా ఇతనిపై ఆరోపణలు వచ్చాయి. ఇతను ఎమ్మార్వో ఆఫీస్ లో ఉద్యోగి కానే కాదు అయినా ఇతను ఎమ్మార్వో ఆఫీస్ లో నిరంతరం తిరుగుతూనే ఫైల్ అటు ఇస్తూ ఇటు ఇస్తూ తాను చేయిస్తానన్న ఫైళ్ళకు సంతకాలు చేయిస్తూ ఉంటాడు. ఈ తతంగమంతా ఎమ్మార్వో ఆఫీసులోని ఉద్యోగులకు తెలిసి జరుగుతుందా ? తెలియకుండా జరుగుతుందా ? అధికారుల చేతివాటం ఏమైనా ఉందా అని ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చిన ప్రజలు అనుకుంటున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా స్పెషల్ ఆఫీసర్ దాసరి వడ్డెన్న



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బిచ్కుందలో గురువారం రోజు ఉమ్మడి కామారెడ్డి జిల్లా స్పెషల్ ఆఫీసర్ అయిన దాసరి వడ్డెన్న గారు ఆకస్మికంగా బిచ్కుంద కాలేజీను తనిఖీ చేశారు ఈ సందర్భంగా అందరూ అధ్యాపకులతో సమావేశం నిర్వహించి సమావేశంలో అడ్మిషన్ల గురించి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల గురించి క్షుణ్ణంగా మాట్లాడినారు ఎట్టి పరిస్థితిలో కూడా ప్రతి విద్యార్థి పాస్ అయ్యేవిధంగా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. డ్రాప్ అవుట్ కాకుండా ప్రతి విద్యార్థి కాలేజీకి హాజరు కావాలిఈ అధ్యాపకుల సమావేశంలో కాలేజీలో మొదటి సంవత్సరం అడ్మిషన్లు 270 అయినందుకు సంతృప్తి వ్యక్తం చేశారుఇంకా అడ్మిషన్లు పెంచే విధంగా కృషి చేయాలని అధ్యాపకులకు సూచించారు.

# చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

CHATTAM NEWS

నిజామాబాద్
శనివారం
19.07.2025




## ఆర్జీయూకేటీ కళాశాలలో యువ వేదిక




**చట్టం, బాసర :** ఆర్జీయూకేటీ బాసరలో జూలై 18న యువ వేదిక కార్యక్రమాన్ని వీ హబ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ సెల్ ఆర్జీయూకేటీబాసర సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ యువతలో ఆవిష్కరణను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమం మే 17న సీఎం అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో వి హబ్, ఆర్జీయూకేటీ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం జరిగిన విషయం విధితమే. దానికి కొనసాగింపుగా నేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ, "యువ వేదిక గ్రామీణ విద్యార్థినులకు జాతీయస్థాయికి నడిపించే ఆవిష్కరణ వేదిక" అన్నారు. ఓ ఎస్ డి. ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్ "ఇది మెంటార్‌షిప్, స్టార్టప్ మద్దతుకు ఉత్తమ ప్రారంభం" అని పేర్కొన్నారు. వి హబ్ ప్రతినిధులు జాహిద్ అఖ్తర్ షేక్, ఉహా సజ్జా, తజ్దార్ అలీ తజ్, రేఖా మేఘనా, సౌమ్య శ్రీ విద్యార్థులకు ప్రేరణ కలిగించే సెషన్లు, డిజైన్ థింకింగ్ వర్క్‌షాప్‌లు నిర్వహించారు. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. టీ. రాకేశ్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే ఈ కార్యక్రమం ద్వారా 300కిపైగా విద్యార్థులు ఆవిష్కరణ, నాయకత్వం, వ్యవస్థాపకతలో ప్రాథమిక అవగాహన పొందారు.

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో మంజూరైన బోరు



**చట్టం కథలాపూర్ :** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తక్కలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో స్మశాన వాటికలో మంజూరైన బోరు వేయడం జరిగింది. కార్యక్రమంలో బీసీల అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ విజయ్, కల్లెడ అరుణ్, భూపెల్లిరాజాగంగారం, రవీందర్, దమ్ము లింగ రెడ్డి, మోహన్ రెడ్డి సాయిబు, రవి, కొమ్మురాయ్య రమేష్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ పురోగతికి డిజిటల్ దిక్సూచి



**చట్టం ఎల్లారెడ్డి :** పీఏఐ (పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్) అవార్డుల నిమిత్తం డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి సురేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి ఎంపీడీవో ప్రకాష్ నేతృత్వం వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన శిక్షణలో 147 ప్రశ్నలకు సంబంధించిన శాఖల వారీ సమాచారాన్ని సమగ్రంగా సేకరించి, సంబంధిత డిజిటల్ ఫార్మ్‌లో నమోదు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ విధానం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. సంబంధిత సమాచారం పూర్తిగా సేకరించి సమయానికి అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

## బాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఎంపీ గోడం నగేష్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రంలో యోనెక్స్ సన్ రైస్ 11th తెలంగాణ స్టేట్ జూనియర్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ లు ప్రారంభించారు. అదేవిధంగా మామడ మండలం కొరటికల్ గ్రామంలో 14 లక్షల నిధులతో ఇరిగేషన్ అభివృద్ధి పనులను మత్తడి ప్రారంభించిన ఎమ్మెల్యే జి ఎన్ ఆర్ కాలనీ నిర్మల్ పట్టణంలోని ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రజలకు వార్దాముంపుతో గురకడంతో ముందస్తుగాని ముంపు ప్రభావిత ప్రాంతమైన కాలనీలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం అధికారులకు ఎటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు పునరుద్ధరణ పనులను వేగవంతం చేసి వరద సమస్య పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. నిర్మల్ పట్టణ రానాపూర్ గ్రామం నుండి గంగాపూర్ తండా వరకు రూపాలు రెండు కోట్ల 40 లక్షల నిధులతో ఆర్ అండ్ బి టి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు వెంగ్వాపేట్ గ్రామంలో నూతనంగా నిర్మించే పీహెచ్సీ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, జిల్లా బీజేపీ అధ్యక్షులు రితేష్ రాథోడ్, జమాల్ వెంకటరెడ్డి, గంగయ్య, నాగభూషణ్, అనిల్, అశోక్, రమేష్, నారాయణ, నరేందర్, సురేష్, శంకర్, శ్రావణ్, నరసారెడ్డి, చంద్రకాంత్, వెంకట్ రెడ్డి, సుభాష్, అంబాజీ, రవి, గంగన్న, నర్సిరెడ్డి, చక్రపాణి, ఆనందం లక్ష్మి, రమణ, సుభాష్, మోహన్ లాల్, రామ్, నెహ్రూ, రితేష్, రాథోడ్, జిల్లా బిజెపి అధ్యక్షులు మండల నాయకులు జిల్లా, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపెట్ మండలం లోని లింగంపేట్ పట్టణం లోని పెద్దమ్మ ఆలయం నుండి పోస్ట్ ఆఫీస్ వరకు కోటి రూపాలయ నిధులతో సి.సి రోడ్ పనులు శుక్రవారం లింగంపెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ ఆధ్వర్యంలో టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పెద్దమ్మ ఆలయం నుండి పోస్ట్ ఆఫీస్ వరకు మట్టి రోడ్ ఉండడంతో వాహనదారులకు వారం సంతాన నిర్వహించే వారికి స్థానికులకు ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లింగంపేట మండల కేంద్రంలో శుక్రవారం జరిగే వారం సంతకు దూర ప్రాంతాల నుండి ఇతర మండలాల నుండి వేల మంది చిరు వ్యాపారులతో పాటు క్రయవిక్రయాలు కొనసాగుతున్నాయి సిసి రోడ్డు లేకపోవడం వల్ల పలువురు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావ్ దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి కోటి రూపాయలు నిధులు సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేశారు. శుక్రవారం సిసి రోడ్లకు శ్రీకారం చుట్టారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో వాహనదారులు కాలనీవసులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో మండల కోఆర్డినేషన్ నాయకులు ఎల్లమయ్య, దశరథ నాయక్ పట్టణ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, సోషల్ మీడియా కోర్డినేటర్ నగేష్, కాంగ్రెస్ నాయకులు వహాబ్, అశోక్, కౌడ రవి, భాస్కర్ గౌడ్, బాలకిషన్ ఎదుల్ సాయిరాం రాజు లింగం సాయికుమార్ తో పాటు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబలకు పరామర్శ



**చట్టం, భైంసా :** తానుర్ మండలంలోని బోల్స గ్రామానికి చెందిన తానూర్ మండల తాజా మాజీ వైస్ ఎంపీపీ జెల్లెవార్ చంద్రకాంత్ యాదవ్ అమ్మ లక్ష్మీ ఇటీవలే అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న శుక్రవారం ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ అనంతరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు త్వరలోనే కోలుకుంటారని మీకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని మన ధైర్యాన్ని అందించి ప్రగాఢ సానుభూతి తెలిపి మీ కుటుంబ సభ్యులకు మీ వెంట నేనుంటా అంటూ ధైర్యాన్ని అందించారు హైదరాబాద్ పట్టణంలోని యశోద ఆస్పత్రిలో పరామర్శించడం జరిగింది. అనంతరం బాసర మండల కేంద్రానికి చెందిన రాజు పట్వారీ అల్లుడు యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతూన్న కార్తీక్ రావ్ ను కలిసి పరామర్శించారు. మీరు వెంట బాసర మాజీ జెడ్పిటిసి రమేష్ బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు.

## పోల్కంపేట్ కురుమ సంఘం అధ్యక్షులుగా కడల బాగయ్య



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామంలో కురుమ సంఘం అధ్యక్షులుగా కడల బాగయ్యను ఎన్నుకున్నట్లు కురుమ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడుగా కడల బాగయ్య, ఉపాధ్యక్షుడు కడల (నడిపోల్ల) పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా గడ్డం సతీష్, కోశాధికారిగా మణిగిరి హన్మంత్, సహకోశాధికారిగా గడ్డిశ్రీనివాస్, సలహాదారుడు కడల సతీష్, లను ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కడల బాలయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు, సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు, అధ్యక్షుడు తో పాటు నూతన కార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టరేట్ పట్టాను అందుకున్న డి.ఎస్.పి

▶ **అభినందించిన వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్**

**చట్టం, బాసర :** తెలంగాణ విశ్వవిద్యాలయంలో జరిగిన రెండవ స్నాతకోత్సవంలో 2011 2012 అకాడమిక్ ఇయర్ సంబంధించిన పీహెచ్డీ పరిశోధకులకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ బిష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా ఆర్జీయూకేటీ బాసరలో సియస్ఓగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ డి. రాజేష్ కు శుక్రవారం డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్షన్ డాక్టర్ డి. రాజేష్ డిఎస్పిని అభినందించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తూనే 5 మాస్టర్ డిగ్రీలు ఎం.ఏ తెలుగు, ఎం.ఏ హిస్టరీ, ఎం.ఏ హ్యూమన్ రైట్స్, ఎం.ఏ పోలీస్ అడ్మినిస్ట్రేషన్ లతోపాటు పరిశోధన చేయాలని మక్కువతో తెలంగాణలోని మథుర బంజారాలపై భారత దేశంలోనే మొట్ట మొదటి పరిశోధన చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ పరిశోధన తెలంగాణ రాష్ట్రంలో పరిశోధన చేస్తున్న పరిశోధకులకు ఇదే ప్రామాణిక పరిశోధనగా నిలుస్తుందని కొనియాడారు. విద్య పట్ల ఆసక్తితో ప్రస్తుతం ఎల్.ఎల్.బి కోర్సును కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ డి రాజేష్ డిఎస్పి మాట్లాడుతూ విసి ప్రొఫెసర్ గోవర్ధన్ ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్షన్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉన్నత స్థాయిలో ఎదగడానికి నిరంతరం ప్రోత్సహించిన నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, నన్ను నడిపిస్తున్న నా భాగస్వామి ప్రొఫెసర్ లావణ్యకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నా జీవితానికి క్రమశిక్షణనేర్పి బలీయమైన పునాది నిర్మించిన మహామహుడు మంత్రిప్రగడ శ్రీధర్ రావు, మానవత్వంతో, దృఢ సంకల్పంతో క్వాలిటీగా జీవించాలని నాగుండెకు పట్టుదలను నేర్పిన కెప్టెన్ లింగాల పాండురంగారెడ్డి, మనసుతో, మమతతో, ఆత్మీయతతో ఉంటూ ప్రకృతితో మమేకమై సర్వోన్నతంగా జీవించాలని నా జీవితాన్ని మలుపుతిప్పిన ఆధ్యాత్మిక గురువు శ్రీరామ్, నా ఉన్నతికి, నా అత్యున్నత Ph.D డిగ్రీ అందుకొనడానికి ముఖ్యమైన కారకులు మథుర లాభాన్ బంజారా జాతికి, నా మిత్రుడు, నా క్లాస్మేట్ తెలంగాణలోని 80 వేల మథుర లంబాడ తెగ రాష్ట్ర అధ్యక్షులు బస్సి తాన్సింగ్ కి ప్రతీ అన్నా తమ్ముడు అక్కా చెల్లెళ్ళకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.




## పి ఆర్ టి యు టిఎస్‌తోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం



**చట్టం, భైంసా :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పి ఆర్ టి యు టి ఎస్ సంఘం తోనే సాధ్యం పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బివి రమణారావు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పి ఆర్ టి యు టి ఎస్ సంఘం తోనే సాధ్యమని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ రమణారావు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. శుక్రవారం బైంసా మండలంలోని మిర్జాపూర్ , బైOసా లోని బాలికల ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సంఘ సభ్యత్వాన్ని మరియు జనరల్ ఫండ్ ను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ , భవిష్యత్తులో అన్ని రకాల జిపిఎఫ్ సరెండర్, టి ఎస్ జి ఎల్ ఐ ఎఫ్ పెండింగ్ బిల్లులు చెల్లించడానికి సంగం రాష్ట్రప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసిందన్నారు .ప్రతినెల పెండింగ్ బిల్లులకై ప్రతినెల 700 కోట్లు విడుదలకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర సంఘ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ చేపడతామని అన్నారు. అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు వర్తించేటట్లు త్వరలో ఉత్తర్వులు విడుదలవుతాయని అన్నారు. 2024 సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమినరేషన్ విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంఘం ప్రాతినిధ్యO చేసిందన్నారు . 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు అక్టోబర్ 10వ తేదీ నుంచి వేతనాలు చెల్లించే విధంగా ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పి ఆర్ టి యు టి ఎస్ సంఘ ప్రాతినిధ్యం మేరకు ఉత్తర్వులు విడుదల కావడం జరిగిందన్నారు . ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ కు సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వ నిబంధన మేరకు GO.25,11 లకు అనుగుణంగా సర్దుబాటు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం చేసిన ప్రాతినిధ్యం మేరకు సీనియర్ జూనియర్లలో, సీనియర్ కు ఆప్షన్ అడగాలని ఉత్తర్వులు విడుదల కావడం జరిగిందన్నారు బదిలీలతో కూడిన పదోన్నతులకు పి ఆర్ టి యు టి ఎస్ సంఘం కట్టుబడి ఉందని త్వరలోనే ఉత్తర్వులు విడుదల చేయడానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సయ్యద్ అన్సర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సలీం హైమద్ మండల అధ్యక్షులు ఎస్ గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శి ఎన్ కృష్ణ, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గంగ ప్రసాద్, ఈ .జనార్ధన్. తదితర ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**చట్టం, పెద్దపల్లి ప్రతినిధి :** మండలంలో నిర్మాణంలో ఉన్న పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మడిపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్, నిర్మాణంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల, ఉషన్నపల్లి గ్రామంలోని నిర్మాణంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మెట్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, అంకంపల్లి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మడిపల్లి, ఉషన్నపల్లి గ్రామాలలో నిర్మాణంలో ఉన్న పాఠశాలల పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మడిపల్లి పాఠశాలలో ప్రహరీ గోడ, గ్రౌండ్ లెవెలింగ్ పనులు కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మొట్లపల్లిలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ముఖ్యంగా పాఠశాల ప్రాంగణం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ మండల పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట కాల్వ శ్రీరాంపూర్ ఎంపీడీవో పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఆరిఫ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రవణ్, మండల విద్యాశాఖ అధికారి మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల కంట నీరు తుడిచే బాధ్యత ప్రభుత్వానిదే: బీజేపీ జిల్లా అధ్యక్షుడు



చట్టం నిజామాబాద్: వర్షాభావం, సాగునీటి కొరతతో నిజామాబాద్ జిల్లా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, భూములు ఎండిపోయి, విత్తనాలు వేసిన పొలాలు బూడిదైపోతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అన్నారు. ఈ గంభీర పరిస్థితిని పట్టించుకోవాల్సిన ప్రభుత్వం గాఢ నిద్రలో ఉందని, రైతుల ప్రాణాలతో ప్రభుత్వం ఆటలాడుతోందని ఆయన విమర్శించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, జిల్లా బీజేపీ నాయకులతో కలిసి కలెక్టర్ టీ. వినయ్ కృష్ణ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దినేష్ పటేల్ మాట్లాడుతూ నిజాంసాగర్ కెనాల్ ద్వారా తక్షణమే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు బతుకుబండిని చీల్చే విధంగా వ్యవహరిస్తోంది ప్రభుత్వం. ఇది ఎంతకాలం చూసి ఊరుకుంటాం విత్తనాలు వేసిన రైతన్నలు నీరు లేక నిలువెల్ల నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని కెనాల్ ద్వారా నీరు విడుదల చేయాలి. లేకపోతే రైతుల పక్షాన బీజేపీ వారం రోజుల్లో ఆందోళనలు చేపడుతుంది అని ఆయన హెచ్చరించారు. బీజేపీ రైతులకు అండగా ఉంటుందని రైతు ఓటుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు రైతులను మరిచిపోయిందని దినేష్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే ప్రతి మండలంలోని రైతులతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకార్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు నాగోళ్ళ, బీజేపీ నాయకులు మాస్టర్ శంకర్, పంచారెడ్డి శ్రీధర్, ప్రమోద్, జగన్ రెడ్డి, నారాయణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఇతర జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## దారిదోపిడికి పాల్పడిన దొంగలు అరెస్ట్...



**చట్టం భీంగల్ :** బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రంలోని కోనాపూర్ గ్రామంలోని దొంగతనంకు పాల్పడిన నిందితులను శుక్రవారం కమ్మర్పల్లి పోలీస్, ఎస్సై అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కత్తితో బెదిరించి రూపాయలు 3.5 లక్షలు, 2 ఫోన్లు, కత్తితో, చోరీకి పాల్పడగా నిందితుల వద్ద నుంచి 3 లక్షల 45000 4 సెల్ ఫోన్లు, స్కూటీని, కత్తిని, రికవరీ చేసినట్లు, సిఐ సత్యనారాయణ, ఎస్సై అనిల్ రెడ్డి, మీడియా సమావేశంలోతెలిపారు. నిందితులను ఆర్మూర్ కోర్టులో హాజరు పరుస్తామని తెలిపి, పోలీసులను తమ యొక్క డ్యూటీని చక్కగా చేసినందున సిఐ సత్యనారాయణ. అభినందించారు.

## భగవద్గీత అందరూ చదవాలి



**చట్టం రామాయంపేట :** రామాయంపేటలో శుక్రవారం సాయంత్రం గీతా భవన్ లో 31 వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీమద్ భగవద్గీత సేవాసమితి ఆధ్వర్యంలో ముఖ్యంగా వైశ్యులు పిల్లలు, మహిళలు వృద్ధులు, అందరూ భక్తిశ్రద్ధలతో కూర్చొని శ్రీకృష్ణుని ఫోటోకు పూలు సమర్పించుకుంటూ పెద్ద ఎత్తున పోగయ్యారు. అనంతరం గీతా పారాయణం చేస్తూ అనేక పూలు పళ్ళు శ్రీకృష్ణునికి సమర్పించారు. అనంతరం వేద పండితుల మంత్రాల మధ్య వారు ప్రసాద వితరణ చేశారు దానితో ముగిసింది.

## ఐటి శాఖ మంత్రి కి జిల్లా కలెక్టర్ నిర్మల్ కోయ్య బొమ్మ బహుకరణ



**చట్టం, బాసర :** తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ దర్శనం కోసం బాసరకు రావడంతో శుక్రవారం ఉదయం ప్రతిష్ఠాత్మక సాంకేతిక పరిజ్ఞాన విద్యాలయం బాసర ట్రిబుల్ ఐటీ లో ఉదయం అతిథి గృహంలో కలిసి రెవెన్యూ కలెక్టర్ కిషోర్ కుమార్ తో పాటు బాసర మాజీ సర్పంచ్ మమ్మాయి రమేష్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రపంచంలోనే కాకుండా దేశంలో రాష్ట్రంలో ఏకైక కోయబొమ్మల ప్రసిద్ధిగాంచిన నిర్మల్ పోయే బొమ్మల నుండి అద్భుతమైన చిత్రీకరణతో కలిగిన చిత్రపటాన్ని జిల్లా కలెక్టర్ మంత్రిని బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించారు. వీరి వెంట జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, భైంసా ఏ ఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్ సీఐ మల్లేష్, బాసర ట్రిబుల్ ఐటీ వైస్ ఛాన్సలర్ వినోద్ కుమార్, పోలీస్ సిబ్బంది శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలో గల ఆషాఢ మాసంలోని ప్రతి సంవత్సరం నిర్వహించే బోనాల పండుగ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు పోతరాజుల వేషాధారణ, శివసత్తుల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. డప్పుల మూతలతో భాజా భజంత్రీలతో పోతరాజులు శివసత్తులు లతో బయలుదేరి మంగళహారతులు బోనాలతో ఊరేగింపుగా, భీంగల్ నగర వీధుల నుండి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని లిటిల్ ఫ్లవర్ తరఫున బోనాలను సమర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయురాలు కూడా బోనమెత్తారు. ఆ దేవుని చల్లగా చూడాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ షఫీ, మేనేజింగ్ డైరెక్టర్ సనా , ఉపాధ్యాయులు, కిషన్ ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణన్, ఇతర టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాసర అమ్మవారి ఆలయ అభివృద్ధిపై మంత్రి అధికారులతో చర్చలు



**చట్టం, బాసర :** బాసర పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి బాసర ఐఐఐటీ వసతి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలను అందజేశారు. శుక్రవారం ఉదయం ప్రతిష్టాత్మక రాజీవ్ గాంధీ సాంకేతిక విద్యాలయం బాసర ట్రిబుల్ ఐటీ లో ఉదయం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఎస్పీ అవినాష్ కుమార్ తో ప్రత్యేక సమావేశం జడ్పీ అనంతరం. బాసర ఆలయంలో అభివృద్ధిపై ఎటువంటి చర్యలు తీసుకుంటే బాగుంటది వాటి యొక్క విధివిధానాల గురించి ప్రత్యేక ప్లాన్ వేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు అదేవిధంగా ట్రిబుల్ ఐటీ కళాశాలలో ఇకనుండి ఎటువంటి అవసరం విద్య వైద్య భోజనం నాణ్యత తో కూడిన అన్ని సౌకర్యాలు కల్పించాలని మీరు వెంట ఉండి చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. అనంతరం జిల్లా అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు.

## నాటిన మొక్కలు భావితరాలకు గుర్తుండాలి



**చట్టం న్యూస్ లింగంపేట్ :** నాటిన మొక్కలు భావితరాలకు గుర్తు ఉండాలని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు ప్రజలకు సూచించారు. శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలోని శెట్టిపల్లి చౌరస్తా సమీపంలో కంపార్ట్మెంట్ నెంబర్ 723 అటవీశాఖ ఆధ్వర్యంలో మనమోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మరియు ఆకుపచ్చ తెలంగాణ సాధనలో భాగంగా, అటవీ శాఖ అధికారులు లింగంపేట్ బీట్ పరిధిలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా మొక్కలు నాటారు మరియు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు పర్యావరణ సంరక్షణ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూ పచ్చదనం పెంచడం అనేది ఈ తరం బాధ్యత మాత్రమే కాదు, భవిష్యత్ తరాల భద్రతకు మనం వేసే బోన్సాయి. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కనీసం ఒక్కో మొక్క నాటి దాన్ని సంరక్షిస్తేనే వాతావరణ మార్పులను ఎదుర్కోవచ్చు. ఆయన అన్నారు. మొక్కల్లోటి చెట్లు పెరిగితే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు

